# సొసైటీ చైర్మన్‌గా మారుతిరెడ్డి బాధ్యతల స్వీకరణ

**కంగ్టి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** సొసైటీ డైరెక్టర్‌గా మారుతి రెడ్డి తిరిగి బాధ్యతలు చేపట్టారు. ఇటీవల సొసైటీ చైర్మన్ పదవిని మండలంలోని తుర్కవడగావ్ గ్రామానికి చెందిన డి మారుతిరెడ్డి కోల్పోవాల్సి వచ్చింది. హైకోర్టు ఆదేశాల మేరకు డిసిఓ సూచనలతో శుక్రవారం మారుతిరెడ్డి తిరిగి సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన మారుతిరెడ్డిని సొసైటీ డైరెక్టర్లు కుపేందర్‌రెడ్డి, పండరి, వైజనాథ్, సంగప్ప, చంద్రమ్మ, హరిసింగ్, ఇంద్రమ్మ, మాజీ ఎంపిపి అధ్యక్షులు రాంరావ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్‌రెడ్డి, నాయకులు నాగ్‌నాథ్, మైపాతి నాయక్, మొగులప్ప, ప్రకాష్, చెన్న బసప్ప, కోటి బడప్ప, గోపాల్, నాగేష్, రాధాకృష్ణ, భీమ్‌రావు, శివకుమార్, బాలాజీ, మాజీ డైరెక్టర్ బాబురెడ్డి, సంగా రెడ్డి, రమ్ముపాటిల్, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసి సభ్యులు చైర్మన్ మారుతిరెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## కల్బేమల్ గ్రామ సభలో అభివృద్ధిపై చర్చ

**న్యాల్‌కల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** మండలంలోని కల్బేమల్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై గ్రామసభలో చర్చించారు. శుక్రవారం గ్రామంలో నెలకొన్న సమస్యలపై, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వివరించాలని సర్పంచ్ మహిపాల్ సూచించగా ప్రజలు స్పందిస్తూ పలు సమస్యలను, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను సభదృష్టికి తెచ్చారు. మిషన్ భగీరథ నీరు, సీసీరోడ్డు, మురుగుకాల్వలు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ ఉపాధి హామీ బిల్లులు తదితర విషయాలపై సభలో చర్చించినట్లు సర్పంచ్ మహిపాల్ పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామిచేసినట్లు సర్పంచ్ వివరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అశోక్‌పాటిల్, వారుడ సభ్యులు సమదానా, పరిమళలమ్మ, సిహెచ్ అశోక్, ముబేన్ రబియాబీ, పంచాయితీ కార్యదర్శి నర్సింలు పాల్గొన్నారు.

## టేక్మాల్‌లో గొర్రెల పంపిణీపై అవగాహన

**టేక్మాల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రైతు వేదికలో గొర్రెల పెంపకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ విజయ్‌శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగ పర్చుకోవాలన్నారు. గొర్రెల అబివృద్ధి పథకం ఫేస్2 లబ్దిదారులు అవగాహన పెంచుకోవాలన్నారు. 414 మంది లబ్దిదారులుగా గుర్తించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జమ్లానాయక్, మండల పశువైద్యాధికారి, రమేష్, ఎంపిపి స్వప్న, ఎంపిడిఓ భారతి, తహాశీల్దార్ హర్దీఫ్‌సింగ్, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు పాల్గొన్నారు.































# వార్తకు 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు












































































